భువనగిరి కోర్టుకు వీల్ చైర్లు అందజేత

వీల్ చైర్లను భువనగిరి కోర్టుకు అందజేస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, జనవరి 30 : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భువనగిరి కోర్టుకు వీల్ చైర్లు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం అభినందనీయమని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన రోటరీ క్లబ్ అందజేసిన వీల్ చైర్లను భువనగిరి కోర్టుకు, కుట్టు మిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగడానికి కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకట్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

'ఎన్‌సీడీసీ రుణాలను మాఫీ చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న రాజు

చౌటుప్పల్, జనవరి 30 : రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపరులకు ఇచ్చిన ఎన్‌సీడీసీ రుణాలను తక్షణమే మాఫీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డీలు పెరిగిపోవడంతో పెంపకందారులకు ఆర్థిక భారం పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు బండారు నర్సింహ, గడగోటి జంగయ్య, కొండె శ్రీశైలం, యాదయ్య, అయిలయ్య, బీరప్ప పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

Date: 30-01-2025

ఇది సాధారణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా, శ్రీ యర్రబోతు సందీప్‌రెడ్డి, వయస్సు: 34, శ్రీ యర్రబోతు వెంకట్‌రెడ్డి కుమారుడు, 7-2-6-DG/136, రోడ్ నెం. 6, దుర్గానగర్ కాలనీ, కర్మన్‌ఘాట్, హైదరాబాద్‌లో నివశిస్తున్నారు. 500 079, 1.22 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పూర్వీకుల ఆస్తికి నిజమైన యజమాని. ఆస్తి తంగడపల్లి (V), చౌటుప్పల్ (M) మరియు యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉన్న సర్వే నెంబర్లు 606/రూ3, 609/ఊ, 742/ఆ2, 743/ఆ2 మరియు 747/లూ లో ఉన్నది. నా క్లయింట్ శ్రీ సందీప్‌రెడ్డి పైన పేర్కొన్న భూమిపై పూర్తి చట్టపరమైన యాజమాన్యం మరియు హక్కులను కలిగి ఉన్నారు. ఈ ఆస్తిపై మరే ఇతర వ్యక్తి లేదా సంస్థకు ఎటువంటి చట్టపరమైన దావా, యాజమాన్యం లేదా హక్కు లేదని దీని ద్వారా పేర్కొనబడినది. పర్యవసానంగా, ఈ ఆస్తికి సంబంధించి ఎలాంటి ఒప్పందం, లావాదేవీలు లేదా రుణాలు అందించడం వంటివి చేయకూడదని సాధారణ ప్రజలకు సూచించబడినది. అలా చేయడం పూర్తిగామీ స్వంత పూచీపై ఉంటుంది మరియు చట్టపరమైన చర్యకు దారితీయవచ్చును.

For and on behalf of Mr. Yerrabothu Sandeep Reddy.

E.RAMESH, Advocate
#7-2-1271/1/15, Shivaji Nagar, Sanath Nagar,
Ranga Reddy Dist-500 018.
Mobile: 8686760585.

రైలు నుంచి జారి పడి ఇద్దరు యువకుల దుర్మరణం

యాదగిరిగుట్ట, జనవరి 30 : ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన అకాశ్‌కుమార్ (20), బీహార్ రాష్ట్రానికి చెందిన నంద(23) సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఖాజీపేటకు వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి రైల్వేస్టేషన్ సమీపం వరకు చేరుకోగానే ప్రమాదవశాత్తు వారిద్దరు రైలు నుంచి జారి కింద పడి మృతిచెందారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి శవ పరీక్ష నిర్వహించారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు

CAUTION NOTICE

That the General Public hereby informed that our client **Smt. DEEPA JAISWAL @ GUNJAN JAISWAL,** W/o. Late Sanjay Jaiswal @ Sanjay Babu Jaiswal, R/o. 3-1-379, Nimboliadda, Hyderabad and her Son **ISHAN JAISWAL,** S/o. Late Sanjay Jaiswal @ Sanjay Babu Jaiswal are the Legal Heirs of Late Sanjay Jaiswal @ Sanjay Babu Jaiswal who died on 08-03-2024 leaving behind them as the Legal Heirs. But, that one **SHARADA BHURIVALE,** W/o. Bharath Lal, her Daughter **MOTESHA SAPNA SINGH,** D/o. Bharath Lal Bhurivale (W/o. Motesha Raju Singh), her Son **SURAJ BHURIVALE,** S/o. Bharath Lal Bhurivale, by creating false and fabricated documents Aadhaar Card, Pan Card, Voter ID, Affidavit etc., and Changed their Names as **JAISWAL SHARADA**, W/o. Sanjay Babu, **MOTESHA SAPNA SINGH**, D/o. Sanjay Babu, **SURAJ BABU**, S/o. Sanjay Babu obtained Death Certificate of Sanjay Babu @ Sanjay Babu Jaiswal showing JAISWAL SHARADA is Wife of Sanjay Babu from GHMC Authorities, basing on that JAISWAL SHARADA executed two Release Deed/s Nos. 6181/2024, Dt: 31-07-2024 & 6460/2024, Dt: 13-08-2024 in favour of her Daughter MOTESHA SAPNA SINGH with regard to the Schedule of Property and also they also by misrepresenting the Court and by filing the fake and fabricated documents filed the Suit for Declaration of Legal Heirs of Late Sanjay Babu died on 08-03-2024 before the Xth Junior Civil Judge, City Civil Court at Hyderabad in O.S.No. 4286 of 2024 and obtained the Judgment and Decree on 28-11-2024 and trying to claim other movable and immovable properties of Late Sanjay Jaiswal @ Sanjay Babu Jaiswal.

Therefore, the General Public hereby warned not to enter/deal into any type of Agreement/s - MOU's with regard to the schedule of property with above said persons any body or Agents/Representatives or if any person/s, already entered into any Agreement/s with anybody shall contact the undersigned with the documentary proof immediately, otherwise our client will be constrained to initiate appropriate Civil and Criminal proceedings against such persons, holding liable them for all the costs and consequences arising therefrom, the said Agreements or Documents are not at all binding on our client in any manner, further our clients taking the steps for Cancellation of above said Release Deeds before the Court of Law.

SCHEDULE OF PROPERTY

All that the Plot No. 152 (H.No. 3-25) & 153 in Survey No. 1 part and 9 part, admeasuring 200 Sq.yards each or 167.2 Sq.meters each, total extent 400 Sq.yards, situated at Deshmukhi Village, Bhoodhan Pochampally Mandal, Yadadri-Bhuvanagiri District, T.S. under the Sub-Registrar, SRO Bibi Nagar.

M/s. P.K. SATYANARAYANA, B.Sc., LL.M., PGD IR & PM, Smt. R.MADHAVI LATHA, B.Com., PGDBM., LL.M (IPR), MBA (FM), PGDFDR.
K.RAMA SHANKAR, M.A., LL.B., PGD Journalism
& ASSOCIATES, Advocates
HIGH COURT OF TELANGANA
Flat No. C-2, Achyutha Reddy Complex, Opp: Red Cross Blood Center, Vidyanagar, Nallakunta, Hyderabad-500 044,
Cell No. 9246585472, 9121354712, email: satyamadvocate35@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC MEMO పోయినది

కుంచం సాయి, S/o. వెంకటయ్య, R/o. వడ్డెరగూడెం గ్రామం, నిడమనూరు (మం), నల్లగొండ జిల్లా అను నా యొక్క ఒరిజినల్ SSC Memo (Regester No.1227109654) పోయినది దొరికినవారు సంప్రదించగలరు. 9948148838.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

పోచంపల్లిలో ఫ్యాషన్ విద్యార్థులు

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను పరిశీలిస్తున్న ఫ్యాషన్ విద్యార్థుల బృందం

భూదాన్ పోచంపల్లి, జనవరి 30 : ఇక్కత్ వస్త్రాల తయారీ ప్రక్రియను తెలుసుకునేందుకు హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీకి చెందిన 37మంది విద్యార్థుల బృందం గురువారం పోచంపల్లి పట్టణాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం, కళా పునర్వియూనిట్, టూరిజం సెంటర్, చేనేత కార్మికుల గృహాలను సందర్శించారు. కళా పునర్వి హ్యాండ్లూమ్‌లో రంగుల అద్దకం, సిల్క్ యారన్ తయారీ, చేనేత మగ్గాలు, చేనేత ఇక్కత్ పట్టు వస్త్రాలు, చిటికీల తయారీ, డిజైన్లను పరిశీలించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్, ప్రభుత్వం చేయూత, ఉపాధి విషయాలను అడిగి తెలుసుకున్నారు. సాంప్రదాయ చేనేత వృత్తికి ఆధునిక సొబగులు జోడిస్తూ భవిష్యత్ తరానికి ఈ వృత్తిని అందిస్తున్న విద్యావంతుడైన సాయిని భరత్‌ను వారు అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ సుస్మిత పాండా, జ్యోతిర్మయి మాట్లాడుతూ కళాత్మక సాంప్రదాయ చేనేత ప్రాశస్త్యాన్ని నేటి తరానికి అందించడానికి ఇలాంటి స్టడీ టూర్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బ్రాండెడ్ వస్త్రాలకు దీటుగా ఫ్యాషన్ వస్త్రాలు రూపొందించడానికి పోచంపల్లి ఇక్కత్ చేనేత వస్త్రాలు ఎంతో అనువుగా ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల జీవన విధానాలు, తెలంగాణ సంస్కృతిని విద్యార్థులకు పరిచయం చేస్తున్నామని తెలిపారు.

ఈ బృందానికి చేనేత సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, చేనేత కళాకారులు సాయిని భరత్, సాయిని భాస్కర్ మార్గదర్శనం చేశారు.

ఇంటర్ బోర్డు నిర్ణయాలు సరైనవి కావు

ప్రైవేటు జూనియర్ కళాశాలల రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేశం

ఇంటర్ నోడల్ ఆఫీసర్ రమణికి వినతి పత్రం ఇస్తున్న తెలంగాణ ప్రైవేటు జూనియర్ కళాశాలల కమిటీ సభ్యులు

భువనగిరి అర్బన్, జనవరి 30 : తెలంగాణ ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావని ప్రైవేటు జూనియర్ కళాశాలల రాష్ట్ర అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అన్నారు. ఈ మేరకు ప్రైవేటు జూనియర్ కళాశాలల కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఇంటర్ నోడల్ ఆఫీసర్ రమణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు 15రోజుల ముందు ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే బోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఇలాంటి ఏర్పాట్లు చేస్తే స్వాగతిస్తామని, ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థియరీ పరీక్ష సెంటర్లకు అనుమతి ఇవ్వబోమని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లేశం, నాయకులు దరిపల్లి ప్రవీణ్, జంగయ్య, శ్రీనివాస్, పరశురాములు పాల్గొన్నారు.

డ్రోన్ సహాయంతో టీబీ రోగుల శాంపిళ్ల రవాణా

అడ్డగూడూరులో డ్రోన్ సహాయంతో శాంపిళ్లను పంపిస్తున్న వైద్య సిబ్బంది

అడ్డగూడూరు, జనవరి 30 : టీబీ రోగుల నుంచి సేకరించిన శాంపిళ్లను అడ్డగూడూరు నుంచి రామన్నపేట ప్రభుత్వ ఏరియా దవాఖానకు గురువారం డ్రోన్ సహాయంతో పంపినట్లు మండల వైద్యాధికారి భరత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో టీబీ లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి డ్రోన్ ద్వారా త్వరగా దవాఖానకు పంపిస్తున్నామన్నారు. దాని వల్ల టీబీ ఉన్నవారిని గుర్తించి మెరుగైన వైద్యంతోపాటు తక్కువ సమయంలో మందులు అందించేందుకు ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. 16 మంది శాంపిళ్లను రామన్నపేట దవాఖానకు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు శారద, సూపర్‌వైజర్ సరోజన, ఎయిమ్స్ సిబ్బంది విద్యాసాగర్, నందకిశోర్ పాల్గొన్నారు.

చీరెల ఉత్పత్తిదారుల సంఘం అభివృద్ధికి కృషి

తడక రమేశ్‌ను సత్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి, జనవరి 30 : పద్మశాలి చేనేత కార్మిక చీరెల ఉత్పత్తి సంఘం అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో గురువారం జరిగిన సంఘం 17వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా వినియోగదారుల అభిరుచుల మేరకు నాణ్యత, నవ్యతతో వస్త్రాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రింటెడ్ వస్త్రాలను ప్రభుత్వం అరికట్టాలని కోరారు. ప్రింటెడ్ వస్త్రాలు అతి చౌకగా లభ్యం కావడంతో చేనేత కార్మికులకు ఉపాధి కరువు అవుతుందన్నారు. అనంతరం చేనేత మార్కెటింగ్‌లో జాతీయ స్థాయి అవార్డు గ్రహీత తడక రమేను సత్కరించారు. కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, సిల్క్ యారన్ అసోసియేషన్ అధ్యక్షుడు సురపల్లి రవీందర్, ఏకేఎల్‌బీ మార్కెట్ చైర్మన్ గుండు శ్రీరాములు, పద్మశాలి మహాజన సంఘం ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం, సంఘం ప్రతినిధులు రమేశ్ , మురళి, యాదగిరి, రామకృష్ణ, బలరాం పాల్గొన్నారు.

బీబీనగర్ ఎయిమ్స్‌లో యూజీ విద్యార్థుల హాస్టల్ ప్రారంభం

హాస్టల్ భవనాన్ని ప్రారంభించి మొక్క నాటుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, జనవరి 30 : మండలంలోని ఎయిమ్స్‌లో యూజీ విద్యార్థుల హాస్టల్ భవనాన్ని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 496 మంది కెపాసిటీతో 20 అంతస్తుల భవనం నిర్మించినట్లు తెలిపారు. కొత్త భవనంలో విద్యార్థులకు మంచి హాస్టల్ వసతి ఏర్పడిందన్నారు. అనంతరం హాస్టల్ భవనం ఆవరణలో మొక్కను నాటారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

రాజాపేటలో పత్తి చేనులో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

రాజాపేట, జనవరి 30 : హైదరాబాద్‌లోని జయశంకర్ వ్యవసాయ కళాశాల ఫైనలియర్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం మండలంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. పంటల సమగ్ర సస్యరక్షణ, సాగు విధానం, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని..!

- పని ఒత్తిడితో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

మిర్యాలగూడ, జనవరి 30 : చదువుకు తగిన ఉద్యోగం రాలేదన్న మనోవేదనతో మానసికంగా కుంగిపోయిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన నూనె రాములు నిర్మల దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్‌కుమార్(30) బీటెక్‌లో ఈఈఈ పూర్తి చేసి చదువు తగ్గ ఉద్యోగాన్ని సాధించాలనే కసితో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. టీఎస్‌జెన్‌కోలో ఉత్తమ గ్రేడింగ్ మార్కులు సాధించినా ఇంటర్వ్యూలో 1:2 స్థాయిలో పోటీ పడగా కాస్తలో ఉద్యోగం చేజారింది. 2024లో టీఎస్‌జెన్‌కో, గ్రూప్-4, తాజాగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు రాశాడు. ఆ తరువాత వెలువడిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికై గతేడాది డిసెంబర్‌లో మిర్యాలగూడ తాసీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరాడు. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హుల జాబితా తయారీ కోసం క్షేత్రస్థాయి సర్వే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ సాగుతున్నది. కొత్తగా విధుల్లో చేరిన ప్రవీణ్‌కుమార్‌కు ఉన్నతాధికారులు సర్వే, దరఖాస్తుల ఆన్‌లైన్ బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసి కంప్యూటర్‌పై పనిచేయడం, గంటల తరబడి కార్యాలయంలోనే ఉండాల్సి వస్తుండడంతో ఒత్తిడికి గురయ్యాడు. పట్టణంలోని రెడ్డికాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్న ప్రవీణ్‌కుమార్ ఈనెల 28న రాత్రి తన తల్లి నిర్మలకు ఫోన్ చేసి 'అమ్మా ఈ ఉద్యోగం నా వల్ల కాదు... సెలవు పెట్టి గ్రూప్స్ ప్రిపరేషన్‌కు వెళ్తా'నని చెప్పాడు. 'ఇప్పటికే నీ అన్న నవీన్ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగానికి సెలవు పెట్టి గ్రూప్స్ కోచింగ్‌కు వెళ్లాడు... నువ్వు కూడా అలాగే చేస్తే ఊర్లో వాళ్లు వేరేలా మాట్లాడుతారు. ఓపిక చేసుకొని వచ్చిన ఉద్యోగం చేయ'మంటూ తల్లి సర్ది చెప్పింది. అయిష్టంగానే మరుసటి రోజు (బుధవారం) ఆఫీస్‌కు వెళ్లకుండా సెల్‌ఫోన్ స్విచాఫ్ స్కూటీపై రూమ్ నుంచి బయటికెళ్లాడు. పట్టణానికి దగ్గరలోని వేములపల్లి మండల కేంద్రానికి చేరుకొని సాగర్ కాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సాగర్ ఎడమకాల్వ కట్టపై గంటల తరబడి అక్కడే ఉన్న స్కూటీని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆఫీస్‌కు వెళ్లకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన తన కుమారుడి ఆచూకీ కోసం ప్రవీణ్ తల్లిదండ్రులు వెతుకుతుండగా.. స్కూటీ సమాచారం తెలియడంతో అది ప్రవీణ్‌దేనని గుర్తించి మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కను నమోదు చేసుకున్న పోలీసులు ప్రవీణ్‌కుమార్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్న క్రమంలో అతడి మృతదేహాన్ని గురువారం మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామ సమీపంలో సాగర్ ఎడమకాల్వలో లభ్యమైంది. మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

నీలగిరి, జనవరి 30 : నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామంలో గురువారం తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చామకూరి వెంకన్న(50) రోజూ లాగే గురువార ఉదయం తాళ్లు గీసేందుకు చెట్టు ఎక్కాడు. మోకు జారడంతో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలున్నారు. భార్య ధనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

లక్ష డప్పుల సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలి

ప్రదర్శన నిర్వహిస్తున్న దళిత ఐక్య వేదిక నాయకులు

భువనగిరి అర్బన్, జనవరి 30 : హైదరాబాద్‌లో వచ్చే నెల 7న జరుగబోయే వేల గొంతులు, లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ భువనగిరిలో శుక్రవారం నిర్వహించే సన్నాహక ప్రదర్శనను జయప్రదం చేయాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య అన్నారు.

సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పట్టణ ప్రధాన రహదారిలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే ప్రదర్శనలో మంద కృష్ణ మాదిగ చేసే ఉద్యమానికి అండగా ఉన్న వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, ఇటుకల దేవేందర్, బండారు రవివర్ధన్, దుబ్బ రామకృష్ణ, బర్రె సుదర్శన్, ఈరపాక నర్సింహ, పాలిశెట్టి అనిల్, సిరిపంగ శివలింగం, సుభాశ్, భాస్కర్‌నాయక్, నరేశ్, కోటేశ్, రాము పాల్గొన్నారు.

'వచ్చే నెల 5న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రాంప్రసాద్

ఆలేరు రూరల్, జనవరి 30 : బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. మండలంలోని కొలనుపాకలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బకాయి బిల్లులు చెల్లిస్తామని మాట ఇచ్చి సంవత్సరం అయినా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఫిబ్రవరి 5న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మురుగు నీటికి దారి చూపాలి

మురుగు నీటి కాల్వను పరిశీలిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఆత్మకూరు(ఎం), జనవరి 30 : మండల కేంద్రంలోని 4వ వార్డులో ఇండ్ల మధ్య నుంచి ఇండియన్ గ్యాస్ గోదాం వరకు నిర్మించిన కాల్వలో మురుగు నిలిచిపోయింది. మురుగు నీటి కాల్వను బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు గడ్డం సతీశ్‌గౌడ్ గురువారం పరిశీలించి మాట్లాడారు. మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు పెరిగాయని, దుర్వాసనతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అనేక సార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీటికి దారి చూపాలని కోరారు. ఆయన వెంట మహేందర్‌రెడ్డి, హైమద్, రాజు, మత్స్యగిరి, వినయ్, వివేకానంద, షరీఫ్ ఉన్నారు.

పల్లెర్లలో అడవి దున్న

పల్లెర్ల గ్రామంలోని అరకు తోటలో సంచరిస్తున్న అడవి దున్న

ఆత్మకూరు (ఎం), జనవరి 30 : మండలంలోని పల్లెర్ల గ్రామ శివారులోని పెసరబండ వద్ద గల అరకు తోటలో గురువారం అడవి దున్న సంచరించింది. గమనించిన రైతులు పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే అడవి దున్న ఉన్న చోటుకు వచ్చారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అడవి దున్న అరకు తోటల నుంచి వేరే చోటుకు వెళ్లిపోయింది. అడవి దున్నను పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

రుస్తాపురంలో బేటీ బచావో, బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు

రుస్తాపురంలో బాలికలకు శానిటరీ ప్యాడ్స్ అందజేస్తున్న మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ నిఖిత

తుర్కపల్లి, జనవరి 30 : జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రుస్తాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బేటీ బచావో, బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్టులు నిఖిత, భార్గవి బాలికలకు నెలసరి రుతుక్రమంపై అవగాహన కల్పించారు. వారికి శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్, ధ